**MITS NSS & NCC CELLS organized Vanam Manam on 21-7- 2018**

**A Report Dr K V V Raaju**

NSS volunteers and NCC cadets moved towards the program " Vanam Manam" on 21st July 2018 in MITS Madanaplle. Principal Dr. C. Yuvaraj taken initiation of plantation program and planted plants in several places . NCC cadets and NSS volunteers given slogans on environment protection, Swachha Bharat, Clean and Green India.

Nearly 100 NSS volunteers and 850 students from different branches including MBA,MCA & NCC cadets are attend the program. The Chief Guest interacted with all the NCC cadets. All the MITS staff & Students engaged in plantation work. On that day almost all the government concerned departments participated in this program and made plantation with whole cit Madanapalle. All the students' volunteers participated with great enthusiasm.



**మిట్స్‌లో వనం-మనం కార్యక్రమం**

విశాలాంధ్ర- కురబలకోట : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విద్యార్థులు వనం-మనం కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదివేడు డివిజన్ అటవీశాఖ నుండి ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్ మరియు హార్స్లీహిల్స్ ఫారెస్ట్ ఆఫీసర్ జ్యోతి మరియు వారి సిబ్బంది పాల్గొని ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ వనం-మనం కార్యక్రమాన్ని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించి హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాబోయే తరం ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటడమే కాకుండా ప్లాస్టిక్ రహిత పర్యావరణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ముఖ్యంగా ఎర్రచందనం, శ్రీగంధం చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ విరివిగా చెట్లు నాటి వాయుకాలుష్యం నుండి భూమిని కాపాడాలన్నారు.అనంతరం ర్యాలీగా వెళ్ళి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.

కళాశాలా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు మొక్కలు, వాటి ప్రాముఖ్యత గురించి వారి విలువైన సమయాన్ని కళాశాల విద్యార్థులకు తెలుపుటకు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మిన్ శ్రీమంతబసు, బిటెక్ మొదటి సంవత్సరం కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కె.వివి.రాజు, ఎన్‌సిసి-ఎఎన్ఓ లెఫ్టినెంట్ నవీన్‌కుమార్, ఎన్‌సిసి క్యాడెట్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




MITS


మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & సైన్స్
(UGC - AUTONOMOUS)
వనం మనం
వనం-మనం
21-07-2018







అటవీశాఖ, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న దృశ్యం

## 'భావితరాలకు ప్రకృతి సంపదను అందిద్దాం'

**కురబలకోట, న్యూస్‌టుడే:** ప్రకృతి సంపదను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని హార్సిలీహిల్స్ ఫారెస్టర్ ఎం.జ్యోతి స్పష్టం చేశారు. 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా శనివారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి మాట్లాడుతూ.. భూమ్మీద వృక్ష సంపదను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సమతుల్యత పాటించకపోతే భావితరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొక్కల పెంపకాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడంతో పాటు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

Horsley Hills Forester M. Jyoti urged that one should strive to gift rich nature to future generations.
On the event of Vanam – Manam, MITS Engineering college organized an awareness program.
This event was organized under the supervision of NSS and NCC where Jyoti stated that every individual should strive to increase the trees on this earth. She opined that if nature is not balanced, survival of future generations remains a question. She reminded how Chief Minister Chandrababu Naidu initiated a pilot project on growing plants. Later, rally and planting saplings within the college premises were organized.